**Government Degree College, Utnoor, Dist:Adilabad**

**Student Study Project**

**Department of Telugu**

**2018-19**

**Topic: A Study on Nagoba Jathara**




**Names of the Students**

| S.No | Name of the Student | Course | Hall Ticket No |
|---|---|---|---|
| 1 | A Kalyani | B.Com(CA) | 388182201 |
| 2 | A.Uma Rani | B.Com | 388182001 |
| 3 | A.Diwakar | B.Com | 388182002 |
| 4 | T.Vijaya Laxmi | B.Com | 388182013 |

Principal
Govt.Degree College
K.B.Complex,UTNOOR-389
Dist.Adilabad-504311


గిరిజనుల పండుగ

మెస్రం వంశీయుల

మహా పూజ


ఆలయ గర్భగుడిలో నాగోబా


# నాగోబా జాతర షురూ


కాలికోమ్ వాయిస్తున్న...

ప్రత్యేక పూజలతో జాతరకు..

కన్నుల పండువగా

## నాగోబా పూర్వ చరిత్ర: ....




→ పూర్వ కాలంలో మెస్రం కుటుంబానికి చెందిన నాగాయి మోతి రాణికి నాగేంద్రుడు కలలోకొచ్చి సర్ప రూపంలో అమె గర్భంలో జన్మిస్తానని చెప్పాడని ఆ కల నిజమైందని గోండుల నమ్మకం. సర్ప రూపంలోని నాగేంద్రునికి తల్లి తన తమ్ముడి కూతురైన గౌరితో వివాహం జరిపించిందని పూర్వీకులు చెబుతుంటారు. గౌరి అత్త ఆజ్ఞ మేరకు భర్త నాగేంద్రుని బుట్టలో పెట్టుకొని గోదావరికి బయలు దేర వెళ్లగా సర్పం ఒక చోట ఉడుం రూపంలో కన్పించడంతో ఆ చోట ఉడుంపూర్ గ్రామం ఏర్పడిందంటారు. ఆ తర్వాత గౌరి గోదావరి నదిలో స్నానానికి వెళ్లగా ఆమెను చూసి నాగేంద్రుడు మనిషి రూపంలోకి మారడానికి అయితే పేరు ప్రతిష్టలు కావాలో సంప్రదాయం కావాలో తేల్చుకోమనగా గౌరి సంప్రదాయాలను లెక్క చేయక పోవడంతో తిరిగి నాగేంద్రుడు పాము రూపంలోకి మారాడనే నానుడి ప్రపంచంలో ఉంది.


నాగోబాను పూజించేందుకు తరలివస్తున్న మెస్రం వంశీయులు(ఫైల్)

* పాట రూపంలో నాగోబా చరిత్ర ...

మర్రి చెట్టు క్రింద బస చేసి నాగోబా పూజించి మెస్రం వంశీయులు కికీ వాయిస్తూ వివరించారు. రెండో పాట రూపంలో వివరించారు. ఇది ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వస్తుంది.

# బండెనక బండి కట్టి.. జాతర దారిపట్టి..!

గిరిజనుల ఆరాధ్య దైవమైన నాగోబా జాతర ప్రారంభానికి ముందు గిరిజనులు వివిధ దేవతలకు పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఆదిలాబాద్ మండలంలోని చిన్న పందర్‌లొద్ది, పెద్దపందిరిలొద్ది గ్రామస్థులు దేవతామూర్తుల విగ్రహాలతో పూజలు చేసేందుకు మరో గ్రామానికి సమీపంలోని చెరువు వద్దకు బయలుదేరారు. అడవుల్లోంచి కాలినడకన వాగులు, వంకలు దాటుకుంటూ ఎడ్లబండిపై వెళ్తున్నారు. శుక్రవారం గుండంలొద్ది గ్రామ సమీపంలో కనిపించిన చిత్రమిది.

– చిత్రాలు : కంది శివప్రసాద్, ఈనాడు, ఆదిలాబాద్



పూజలు చేసేందుకు కాలినడకన, ఎడ్లబండ్లపై వెళ్తున్న గిరిపుత్రులు



మోదుగు చెట్టు పై ఉంచిన గంగాజలం

## మొదటి రోజు - గంగా జలాలు: ....

కాలి నడకన పవిత్ర జలాలకు: తమ ఆరాధ్య దైవం నాగోబాను అభిషేకించేందుకు మెస్రం వంశీయులు పవిత్ర గంగా జలాలు ఉపయోగిస్తారు. ఇందు కోసం కాలి నడకన సుమారు 15 రోజుల పాటు మెస్రం వంశీయుల నివాసం ఉండే గ్రామాల గుండా కాలినడక యాత్ర సాగుతుంది. ముఖ్యంగా ఇంద్రవెల్లి, నార్నూర్, జైనూర్, సిర్పూర్(యు), లింగాపూర్ మండలాల మీదుగా మెస్రం వంశీయులు జన్నారం మండలం కలమడుగు గోదావరి రేవులోని హస్తినమడుగు చేరుకుంటారు. హస్తినమడుగు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పవిత్ర గంగాజలం తీసుకొస్తారు. గంగా జలాలతో వచ్చిన మెస్రం వంశీయులు ఇంద్రవెల్లిలోని ఇంద్రాయిదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి కేస్లాపూర్‌లోని నాగోబా ఆలయానికి సమీపంలో ఉండే మర్రి చెట్ల వద్ద విడిది చేస్తారు.




గంగాజలాలతో నాగోబా చేరుకున్న మెస్రం వంశీయులు

ప్రారంభం: దక్కన్ పీఠభూమిలో పేరుగాంచిన ఆదివాసీల ఆరాధ్య దైవం నాగోబా సంబరం ఆదిలాబాద్ జిల్లా కేస్లాపూర్. నాగోబా ఆలయంలో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ప్రతి యేటా పుష్య మాస అమావాస్య అర్ధరాత్రి పవిత్ర గంగా జలంతో అభిషేకించి మహాపూజ నిర్వహణతో నాగోబా జాతరను మెస్రం వంశీయులు ప్రారంభిస్తారు. అంతకు ముందు అమావాస్యకు నెల రోజుల ముందు నుంచి నాగోబా ప్రచార యాత్రను నిర్వహించి తమ ఇలవేల్పును అభిషేకించేందుకు అత్తల మడుగు నుండి పవిత్ర గంగాజలాలను మెస్రం వంశీయులు తీసుకువస్తారు. అంతకు మూడు రోజుల ముందు చేరి అనుగ్రహం పొందాక నాగోబా ఆలయానికి సమీపంలోని మర్రి చెట్ల (వడమర) వద్దకు చేరుకొని విడిది చేస్తారు. నాగోబా జాతరకు ఆదివాసీలు కూడా వస్తారు. 16న అర్ధరాత్రి మహాపూజలు ప్రారంభం అయ్యాయి.


గంగా జలం తీసుకువస్తున్న పూజారి


మెస్రం వంశీయులు విడిది చేసే (వడమర) ఫైల్)


నాగోబాకు పూజలు చేసేందుకు జలాలు తీసుకొస్తున్న మెస్రం వంశీయులు (ఫైల్)

## ప్రచార యాత్రలో:......

→ పుష్య మాస అమావాస్యకు ముందు వచ్చే నెల వంకతో నాగోబా జాతరకు మెస్రం వంశీయులు శ్రీకారం చుడుతారు. జాతర ప్రారంభానికి ముందు ఐదు నుంచి ఏడు రోజుల పాటు ఎడ్ల బండి సాయంతో కటోడ ప్రధాన్ ప్రచార యాత్రకు బయలుదేరి వెళతారు ఈ యాత్ర మెస్రం వంశీయులు గ్రామాల నుండి కొనసాగుతుంది ఈ యాత్ర ద్వారా నాగోబా జాతర నిర్వహణను మెస్రం వంశీయులకు తెలియజేసి వస్తారు.



కాగడాలతో పటేల్ వెంకట్‌రావును తీసుకువెళ్తున్న దృశ్యం



దేవత పూజలకు ఇంటినుంచి బయల్దేరిన పటేల్ వంశస్థులు



దేవత పూజలకు సిద్ధం అవుతున్న పటేల్ వంశస్థులు

నాగోబా మహాపూజకు అవసరమయ్యే గంగా జలంతో ఈ నెల 12న మర్రి చెట్టు వద్దకు చేరిన మెస్రం వంశీయులు మర్రి చెట్టు వద్ద రెండు రోజుల పాటు విశ్రాంతి తీసుకొని ఆదివారం రాత్రి తూము పూజలు నిర్వహించారు. మెస్రం వంశంలోని 22 కితల్లో మరణించిన 70 మందికి పేరు తూము పూజలు నిర్వహించారు ఈ పూజలు నిర్వహించడం వల్ల మరణించిన వారు నాగోబా సన్నిధికి చేరుతారని మెస్రం వంశీయుల నమ్మకం అదే విధంగా మర్రి చెట్టు వద్ద బస చేసిన మెస్రం వంశీయులు 22 కితల వారిగా వంటలు చేసి సహపంక్తి భోజనాలు చేశారు.

## కేతాల వారీగా వంట పొయ్యిలు :.....



గోవడ్ వద్ద బస చేసే మెస్రం వంశీయులు ప్రత్యేక పూజల ముగింపు వరకు 22 కితల వారీగా 22 పొయ్యిలు ఏర్పాటు చేసుకొని వంటలు చేసుకుంటూ పూజిస్తారు.



మెస్రం వంశం కితలు.. పటేల్, కటోడ, నాయక్‌వాడి, గౌంకి, ఛాడియాల్, ఖమపోడియాల్, కోర్యార్, సహెల, ప్రధాన, కోత్వాల్, కుడ్, ఖటేరి, దేకల, హవల్దార్, సరకపల్లియం, రంకం, బండేర్ జోపాల్, బొడ్డింగూడియాల్, పరేబొరుడు, దిహే, మడప్యార్, ఇలా ఎవరికి వారు విడివిడిగా ప్రత్యేక వంటకాలు చేస్తూ ఆరాధ్య దైవానికి నైవేద్యాలు సమర్పిస్తూ సహపంక్తి భోజనాలు చేస్తారు.

ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన మెస్రం వంశం పటేలు మర్రిచెట్ల వద్దకు పటేల వంశస్థులు దేవత పూజ సామగ్రితో బయలు దేరుతున్నట్లు ప్రధాన కాలకేష తో వినిపించగానే ఇతర తెగలవారు అందరు ఒకే పటేల వంశానికి స్వాగతం పలుకుటకు సిద్ధం అయ్యారు. 21 తెగల మెస్రం వంశ-స్థుల సముక్షంలో ఆదివాసీల సంప్రదాయానికి నిదర్శనం అయిన కొనదెలరు మెస్రం వంశం పటేలు ఆదివాసీలు కొకడల ప్రదర్శన, డోలు, సన్నాయిల వాయిద్యముల చెట్ల వద్దకం స్వాగతించారు మెస్రం వంశం పటేలు కొనేరులో ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి సంప్రదాయబద్ధ-ంగా మామిడి చెట్టు ముందుకు వచ్చి ఒంటి కాలిపై మొక్కుకున్నారు

## పెర్సపేన్ భాన్ దేవతలకు పూజలు:.....

నాగోబా మహాపూజ తర్వాత నాగోబా ఆలయం వేదికగా పర్సపేన్‌కు మెస్రం వంశస్థుల ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ పూజ కార్యక్రమాలను పురుషు-ల మాత్రమే నిర్వహించడం విశేషం కాగా పర్సపేన్ పూజల అనంతరం మహాపూజ తర్వాత నిర్వహించే భేటీలో పరిచయం అయిన మెస్రం కోడళ్లు కొత్త కుండలతో మర్రిచెట్టు (వడమర) వద్ద





మటి పుట్టల వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం(ఫైల్)



కేస్లాపూర్ పొలిమేరలో పూజలు చేస్తున్న పటేళ్లు

గల బావి నుంచి పవిత్ర జలాలు తీసుకువచ్చి ఆలయం వేదికగా ఉన్న భాన్ దేవత ఆలయంలో పూజలు నిర్వహిస్తారు. ఈ పూజల్లో భాన్ దేవతలను మట్టితో తయారు చేసి ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ పూజల్లో మహిళలకు అధిక భాగస్వామ్యం ఉంటుంది.

### ఏటా సంప్రదాయం పూజలు:.....

తమ పూర్వీకుల కాలంలో నిర్మించిన పురాతన కోట, కట్టడాలతో పాటు వారి చరిత్రను భావితరాలకు అందించాలనే సదాశయంతో గిరిజనులు ఇక్కడ ఏటా సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహిస్తుంటారు. గోండు రాజుల చరిత్రకు సాక్ష్యంగా నిలిచిన కోట పరిసరాలలో పురావస్తుశాఖ బోర్డు మాత్రమే ఏర్పాటు చేశారు తప్ప ఎలాంటి పరిరక్షణ చర్యలు చేపట్టలేదు.

## మెస్రం వంశీయులే కటోడాలు:- .....

నాగోబా దేవతకు పూజలను మెస్రం వంశీయులే నిర్వహిస్తారు. మెస్రం వంశంలో 22 తెగల వారుంటారు పెద్దవారు దేవతలను కొలిచే .





మడావి, మర్సుకోల, పుర్కా, మెస్రం, పర్చా, పంద్రా, ఉర్వేత అనే ఇంటి పేర్ల గల వారు మెస్రం వంశీయుల కిందకే వస్తారు. బాలే సూర్యత, బాలే ఇత్యాల, బాలే చైతాల, బాలే కేషల, అనేమలాల, ధనమలాల, పోసమె -లాల అనే పెద్దలు అల్లుడు అల్లుళ్లతో పాటు 22 తెగల వారుంటారు. నాగోబాకు పూజలు చేసే పూజారు (కటోడ)లను మూడేళ్లకోసారి మార్చుతూ ఉంటారు నాగోబాకు పూజలు నిర్వహించే మెస్రం వంశీయులు ఆలయం వద్ద ఉన్న కోనేరు లోనే వంట చేస్తారు. ఆచారం ప్రకారం 22 కితల ద్వారా పొయ్యిలను కోనేరులో ఏర్పాటు చేసుకొని అందులో ఉండి నాగోబాను కొలుస్తారు.

ఎన్నో తరాల చరిత్ర ఉన్న నాగోబా ఆలయాన్ని మెస్రం వంశస్థులం ఆరాధ్య దైవంగా కొలుస్తాం ప్రధానంగా కేరమెరాజుల. చరిత్ర తరతరాలకు తెలియాలన్నదే మా తాపత్రయం.

## నాగోబా సన్నిధిలో భేటీ......



భేటింగ్ కోసం హాజరైన మెస్రం వంశ ఆడపడచులు

→ పుష్యమి అమావాస్య నాగోబా జాతర సందర్భంగా ఆలయ సన్నిధిలో భేటీ నిర్వహిస్తారు. ఆలయంలో తయారు చేసిన పుట్టల వద్ద నూతన దంపతులతో ప్రత్యేక పూజ నిర్వహిస్తారు. నాగోబా దర్శనం అనంతరం మెస్రం వంశంలోని కుల పెద్ద భార్య కోడళ్లను వంశస్థులకు పరిచయం చేస్తారు. అప్పటి నుంచి వారిని మెస్రం వంశ కోడళ్లుగా గుర్తిస్తారు. భేటీ జరగనంత వరకు కోడళ్లను వారి వంశస్థులుగా గుర్తించకపోవడం విశేషం. గిరిజన జాతరల్లో నాగోబాది ప్రత్యేకత కలిగి ఉంటుంది. ఇందులో మెస్రం వంశీయుల ఆధిపత్యం కనిపిస్తుంది. పూర్వ కాలం నుంచి ఇప్పటి వరకు కూడా జాతర జరిగే తీరు తెన్నులు చూస్తుంటే వారి ఆచార వ్యవహారాలు ఎంత సంప్రదాయబద్ధంగా ఉంటాయో ఇట్టే తెలుస్తుంది.

### మహాపూజ..... భేటింగ్:

రోజు నాగ పూజలను మొక్కిన మెస్రం వంశీయులు పుష్యమాసం అమావాస్యను పురస్కరించుకొని రాత్రి 9 నుంచి 11 గంటల వరకు గోదావరి హస్తిన మడుగు నుండి తీసుకొచ్చిన గంగాజలంతో ఆలయాన్ని శుద్ధి చేసి నాగోబాకు జలాభిషేకం చేశారు. అనంతరం మహాపూజను నిర్వహించారు. మహాపూజ అనంతరం నాగోబా దర్బారుకి వచ్చిన జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, భక్తులు మెస్రం వంశీయులతో కలిసి నాగోబా జాతరను ప్రారంభించారు. అనంతరం రాత్రి ఒంటి గంట నుంచి బుధవారం తెల్లవారు జాము వరకు.

రోజుల వరకు బేటింగ్ పూజలు నిర్వహించారు బేటింగ్ పూజలో మెస్రం వంశంలో కొత్తగా పెళ్లి చేసుకున్నవారు ఇప్పటి వరకు నాగోబాదర్శనం చేయని 100కు పైగా మెస్రం వంశం కోడళ్లు తెల్లటి దుస్తులు ధరించి బేటింగ్ పాల్గొన్నారు. ముందుగా బేటింగ్‌కు వచ్చిన కోడళ్లకు మెస్రం వంశ మహిళల సహకారంతో నాగోబా ఆలయం, సతీదేవత ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేయించి దేవతలను చూపెట్టారు అనంతరం ఆలయంలో వరుసలో కూర్చొని మెస్రం వంశ పెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ బేటింగ్ కార్యక్రమంతో వారు పూర్తిగా మెస్రం వంశంలో చేరినట్లు భావిస్తారు.



...మత పెద్దలకు మొక్కుతున్న ఆదివాసీలు

సిరికొండలో కుండలను తయారు చేస్తున్న గుగ్గిల రాజేశ్వర్

## సిరికొండ కుండల్లోనే:

→ మెస్రం వంశీయులు ఎంతో పవిత్రంగా కాలినడకన వెళ్లి తీసుకువచ్చే పవిత్ర గంగాజలంతో పాటు ఇతర పూజా కార్యక్రమాలకు సిరికొండలో తయారు అయ్యే కుండలను వాడటం తరతారాలుగా వస్తోంది. జాతర సమయంలో వారం రోజుల పాటు నైవేద్యం, పూజల కోసం నీటిని వాడటం కోసం కాక కుడుముల వద్ద పెద్ద కుండలు (కాగు) ను ఏర్పాటు చేసుకుంటారు. ఈ కుండలు సిరికొండలో తయారు అవుతాయి. జాతర నిర్వహణ కోసం దాదాపుగా 16 పెద్ద కుండలు (బానలు) 50 చిన్న కుండలు వాటిపై పెట్టే మూతలు మరో 50 తయారు చేయాల్సి ఉంటాయి. 150 దివిటీలు వాటిని పూజలకు ఉపయోగిస్తారు. రెండు కాగుల వాటిని ఆలయం వద్ద కర్మల్లో నీళ్లకు ఉపయోగిస్తారు. అనాదిగా వస్తోంది.

గంగాజలం సేకరణకు సైతం అదే కుండలే :—

—: ఏటా తయారు చేసేది కుమ్మరి వంశస్తులు

ఇంద్రవెల్లి మండలంలోని నాగోబా జాతరకు... సిరికొండ మండలం కుమ్మరి వంశస్తులు తయారు చేసే కుండలకు శతాబ్దాల అనుబంధం ఉంది. నాగోబాకు సమర్పించే నైవేద్యం నుండి అభిషేకానికి తీసుకువచ్చే గంగా జలం వరకు మెస్రం వంశీయులు చేసే ప్రతీ కార్యానికి ఉపయోగించే కుండలన్నీ సిరికొండ వంశస్తులు తయారు చేసినవే. శతాబ్దాలుగా ఈ ఆనవాయితీ కొనసాగుతుంది తొలిసారి జాతర ప్రారంభంలో నాగోబా దైవం మెస్రం వంశీయులకు కలలోకి వచ్చి సిరికొండలోని కుమ్మరి వంశస్తులు తయారు చేసిన కుండలనే పూజకు ఉపయోగించాలని చెప్పినట్లు చెబుతుంటారు



నాగోబా దేవాలయ ముఖ ద్వారానికి పూజలు చే

పుట్టను తయారు చేస్తున్న మెస్రం వంశ అ

కుండలు తీసుకుంటున్న మెస్రం ఆడపడుచులు

సిరికొండ నుంచి తీసుకు వచ్చిన కుండలకు పూజలు చేస్తూ..

నాగోబా విగ్రహానికి పూజలు నిర్వహిస్తున్న మత పెద్దలు

శతాబ్దాలుగా కొనసాగుతున్న సంప్రదాయం:

→ ఏటా పుష్యమాస అమావాస్య ప్రారంభంలో నెలవంక కనిపించడంతో నాగోబా జాతరకు సన్నాహాలు ప్రారంభమవుతాయి. జాతరకు 15 రోజుల ముందు మెస్రం వంశీయులు ముందుగా సిరికొండ మండల కేంద్రంలోని కుమ్మరి వంశస్తులైన ఇంటికి చేరుకుంటారు జాతరకు కావలసిన కుండలు పెద్ద కుండలు 16, చిన్నకుండలు 50 వాటి పై పెట్టే మూతలు మరో 50, కడువంతలు 45 దొంతెలు 150, కాగులు 2, పెంకులు 20 తయారు చేయవల్సిందిగా కోరుతారు

## సిరికుండలను ఇలా....—

→ జాతర ప్రారంభానికి ముందు కలిసేలు తయారు చేసిన కుండలతో గంగాజలం కోసం బయలుదేరుతారు. పవిత్ర జలం సేకరించి తెచ్చుకున్నాక నీటిని పెద్ద కుండల (బానల)ను ఆలయం వద్ద కొన్నాళ్ల నిల్వకు ఉపయోగిస్తారు కావాలం తెలంగా పూజలకు పడలను కలిసిన ఆలయ పరిసర ప్రాంతాల్లో వివిధ రకాల పిండి వంటలతో పాటు నైవేద్యం తయారు చేయడానికి వాడుతారు.



నాగోబా పూజల్లో భాగంగా మట్టితో తయారు చేస్తున్న ప్రతిమలు(ఫైల్)

## తరతరాల ఆచారం....—

మెస్రం వంశ ఆచారం ప్రకారం ఈ రెండు కుటుంబాల మధ్య పెళ్లిళ్లు బంధం ఉంది ఘనంగా ఉంది 30 పెళ్లినా, ముందు 40 వెళ్లినా తయారు చేసి ఇచ్చారు.

ముగింపు:— **దర్బార్**......!



దర్బార్‌కు హాజరైన ఆదివాసీలు

## దర్బార్ హైమన్ డార్ఫ్ ఆలోచనకు రూపం:

→ నాగోబా జాతర సందర్భంగా ఈ సారి నాగోబా సన్నిధిలో నిర్వహించే దర్బార్ కు 72 ఏళ్లు. 1940లో ఆదివాసీ అమరవీరుడు కుమరంభీం జోడేఘాట్ లో నిజాం సైనికుల తూటాలకు బలయ్యారు. దీంతో ఆదివాసీల్లో చెలరేగిన అసంతృప్తిని తెలుసుకోవడంతో పాటు వారి జీవన విధాన పై అధ్యయనం చేయాల్సిందిగా నిజాం ప్రభుత్వం ఇంగ్లాండ్ దేశానికి చెందిన మానవ వంశాల శాస్త్రవేత్త హైమన్ డార్ఫ్ ను జిల్లాకు పంపింది. ఈ క్రమంలో 1948లో జిల్లాలో మార్లవాయికి వచ్చిన హైమన్ డార్ఫ్



దర్బార్‌కు హాజరైన ఆదివాసీలు

ఆదివాసీ గూడెల్లో తిరుగుతూ వారి జీవన విధానం పై అధ్యయనం కొనసాగించే క్రమంలో కేస్లాపూర్ లోని నాగోబా జాతరకు వచ్చారు. ఈ జాతరలో జిల్లాలోని ఆదివాసీలే కాకుండా పక్క జిల్లాల నుండి పెద్దఎత్తున ఆదివాసీలు తరలి రావడం సమస్యల పై తరలి రావడం కలిపించింది జాతర జరుగుతూ ఉన్నన్ని రోజులు ఒకరికొకరు వారి వారి కష్టసుఖాలు చెప్పుకోవడం, చర్చించుకోవడం హైమన్ డార్ఫ్ దృష్టిలో పడింది.


జాతర స్టాల్స్ వద్ద మంత్రి, ఎంపీ, కలెక్టర్, నాయకులు

జనంతో కిటకిటలాడుతున్న జాతర ప్రాంగణం

## నిర్విఘ్నంగా నాగోబా దర్బార్......!



నాగోబా సందడి

నాగోబా జాతర ఉత్సవాన్ని డ్రోన్ కెమెరా ద్వారా బంధించిన దృశ్యాలు






జనంతో కిటకిటలాడుతున్న జాతర ప్రాంగణం

→ ఆదివాసీల సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు నాగోబా సన్నిధిలో 63 ఏళ్ల నుండి కొనసాగుతున్న గిరిజన దర్బార్.

# ఆదివాసీల సంస్కృతి చిరస్మరణీయం

→ తెలంగాణా రాష్ట్రంలో ఆదివాసీ గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు చిరస్మరణీయంగా మదిలో నిలిచి ఉంటాయని ఆదిలాబాద్ వారు అన్నారు. సోమవారం నాగోబా జాతరలో జరిగిన దర్బార్‌లో మాట్లాడుతూ చేపట్టి కూసం రోజులు పూర్తయిందని తెలిపారు గిరిజనులు ఈ స్థాయిలో ఆదివాసీ బద్దంగా ఉండటం ప్రశంసించారు తెలంగాణలో ఆదివాసీల సంస్కృతి మరింత భావంగా ఉండాలి నాగోబా జాతరలో కొత్తగా జిల్లా కోసం రావడం, భేటింగ్ నిర్వహించటం, పట్టాలు తయారుచేయడం. ఎంత అభిమానం ఉందో అంత ప్రేమ ఉంది.



జొన్నరొట్టె రుచిని చూస్తున్న మంత్రి జోగురామన్న, కలెక్టర్ దివ్య, ఎంపీ

ఆదివాసీలలో గిరిజనులు ఒక్కొక్కరికి ఒక సంప్రదాయం ఉంది వారందరిని చూస్తుంటే పువ్వుల బొకేల గుర్తుకు వస్తున్నారని తెలిపారు.